# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 144. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శనివారం.15.02.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## ఆసియా కుబేర కుటుంబాల్లో అంబానీ టాప్

ముంబయి :అమృత్ తెలంగాణ: ఆసియాలోనే అత్యంత కుబేరుల్లో ముకేశ్ అంబానీ కుటుంబం టాప్‌లో ఉంది. అగ్రశ్రేణి 20 మంది కుబేరుల్లో భారత్‌కు చెందిన ఆరు కుటుంబాలు ఈ జాబితాలో చోటు సంపాదిం చుకున్నాయని బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. ఈ జాబితాలో మిస్త్రీ, జిందాల్, బిర్లా, బజాజ్, హిందుజా కుటుంబాలు ఉన్నాయి. అంబానీ ఫ్యామిలీ సంపద ఏకంగా 90.5 బిలియన్ డాలర్లు (రూ.7.86 లక్షల కోట్లు)గా ఉంది. రెండో స్థానంలో థారులాండ్‌కు చెందిన చీరావనోండ్ కుటుంబం రూ.3.70 లక్షల కోట్లుగా నమోదయ్యింది. కాగా.. అంబానీ కుటుంబ సంపదలో దాదాపు ఇది సగం కంటే తక్కువ. ఈ జాబితాలో నాలుగు, ఏడు, తొమ్మిదవ స్థానాల్లో భారత్ నుంచి మిస్త్రీ కుటుం బం, జిందాల్ ఫ్యామిలీ, బిర్లా కుటుం బాలు ఉన్నాయి. బజాజ్, హిందుజా కుటుంబాలు వరుసగా 14, 19వ స్థానాలను దక్కించుకున్నాయి.

## ప్రయాగ్‌రాజ్ టు అయోధ్య..4 గంటల సమయానికి 36 గంటలు పడుతుంది

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. గంగా, యమున, సరస్వతీ నదులు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. దీంతో ప్రయాగ్‌రాజ్ వైపు వెళ్లే దారులన్నీ వాహనాలతో రద్దీగా మారాయి. దాదాపు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. ఇక కుంభమేళా ఎఫెక్ట్‌తో ప్రస్తుతం యూపీలోని ప్రఖ్యాత ఆలయాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోతున్నాయి. కుంభమేళాకు వచ్చిన భక్తులు అట్నుంచి అటు కాశీ, అయోధ్య వెళ్తున్నారు. దీంతో ఆయా ఆలయాల్లో సాధారణం కంటే అధిక సంఖ్యలో రద్దీ నెలకొంది. తాజాగా అయోధ్య వెళ్లే దారుల్లో ట్రాఫిక్ జామ్ తలెత్తింది.

# 105 ఇంటిగ్రేటెడ్ గురుకులాల పనులు రెండేండ్లలో పూర్తి చేయాలి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో 105 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలకు సంబంధించిన పనులను రెండేండ్లలో వంద శాతం పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విద్యాశాఖ ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షించారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రతి నియోజకవర్గంలో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల స్థలాల సేకరణ, ఇతర వివరాలను అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ వంద నియోజవర్గాల్లో నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు ఉండాలని చెప్పారు. నియోజకవర్గాల్లో స్థలాల కేటాయింపులు పూర్తయిన వాటికి అనుమతులకు సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత స్థలాలు గురుకుల పాఠశాలల ఏర్పాటుకు అనువుగా ఉన్నాయో లేదో పరిశీలించాలని కోరారు. అనువైన స్థలం లేని చోట ప్రత్యామ్నాయ స్థలాన్ని సేకరించాలని సూచించారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి వీలైనంత త్వరగా స్థలాల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. గురుకుల పాఠశాలల నిర్మాణానికి స్థలాల గుర్తింపు ప్రక్రియకు సంబంధించి వారం రోజుల్లో నివేదికను అందించాలని కోరారు. ఇప్పటికే స్థల సేకరణ జరిగిన నియోజకవర్గాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండేండ్లలో 105 నియోజకవర్గాల్లో అన్ని రకాల మౌలిక వసతులతో వందశాతం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో ప్రమాణాలతో కూడిన సరైన మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. క్రీడాస్థలం, అకడమిక్ బ్లాక్, ఇతర సౌకర్యాలను భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలను సిద్ధం చేయాలని కోరారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన నిధులను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి, టీజీఈడబ్ల్యూఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ గణపతిరెడ్డి, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వీసీ సూర్య ధనుంజరు తదితరులు హాజరయ్యారు.

# ఆర్ఆర్ఆర్ పనుల వేగం పెంచండి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రాంతీయ వలయ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆర్‌అండ్‌బీ శాఖ ముందస్తు బడ్జెట్ సమీక్ష చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు డీపీఆర్ త్రిడీ డిజైన్లు వంటి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎంత వేగంగా పనులు చేపడితే అంత వేగంగా నిధులు మంజూరు చేస్తామని, నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం అధికారులకు భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బీ శాఖకు ఉన్న ఆస్తులపై నివేదిక రూపొందించాలనీ, పెద్ద సంఖ్యలో ఉన్న విలువైన ఈ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా అధికారులు అన్ని స్థాయిల్లో చర్యలు చేపట్టాలని ఇరువురు మంత్రులు ఆదేశించారు. హైబ్రిడ్ యాన్యూటీ హెడ్ (హమ్) రహదారుల నిర్మాణం వేగవంతం చేయాలని చెప్పారు. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి వచ్చే రహదారులు పూర్తిస్థాయిలో అభివద్ధి చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం మేరకు రోడ్లు భవనాల శాఖ అధికారులు పనులు చేపట్టి నిధులు సద్వినియోగం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. గత పదేండ్లుగా పాలించిన వారు ఈ చట్టాన్ని నిర్లక్ష్యం చేశారని గుర్తుచేశారు. తిరిగి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ చట్టం నిధుల మేరకు స్థానికంగా పనులు చేపడుతున్న విషయాన్ని ఆ ప్రాంత నేతలు, ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులపై ఉందన్నారు. కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ శాఖ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో ఏవియేషన్ రంగానికి తగిన ప్రోత్సాహం అందిస్తామని మంత్రులు తెలిపారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకష్ణారావు, వికాస్‌రాజ్, డిప్యూటీ సీఎం ప్రత్యేక కార్యదర్శి కష్ణభాస్కర్, కార్యదర్శి దాసరి హరిచందన, ఆర్థిక శాఖ కార్యదర్శి హరిత తదితరులు పాల్గొన్నారు.

# ఇంజినీరింగ్ విద్యలో కీలక మార్పులు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఇంజినీరింగ్ విద్యలో కీలక మార్పులు తీసుకురావాలని ఉన్నత విద్యామండలి సమాలోచన చేస్తున్నది. ప్రస్తుతం జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూ) హైదరాబాద్, ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ), కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ), మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం (ఎంజీయూ) పరిధిలో ఇంజినీరింగ్ కాలేజీలున్నాయి. అయితే అన్ని విశ్వవిద్యాలయాల పరిధిలో ఒకే విధమైన సిలబస్, క్రెడిట్స్, డిటెన్షన్ విధానం అమలు కావడం లేదు. ఒక్కో విశ్వవిద్యాలయం పరిధిలో ఒక్కో రకమైన విధానం అమలవుతున్నది. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదాహరణకు జేఎన్టీయూ హైదరాబాద్ పరిధిలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం రెండో సెమిస్టర్ విద్యార్థులు రెండో ఏడాది మూడో సెమిస్టర్‌కు ప్రమోట్ కావాలంటే 25 శాతం క్రెడిట్స్ సాధించాలి. అదే ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) పరిధిలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం రెండో సెమిస్టర్ నుంచి రెండో ఏడాది మూడో సెమిస్టర్‌కు ప్రమోట్ కావాలంటే 50 క్రెడిట్లు పొందాలి. ఇలా విశ్వవిద్యాలయాల మధ్య ప్రమోట్ కావడానికి, డిటెన్షన్ విధానం అమల్లో వ్యత్యాసం ఉన్నది. దీంతో జేఎన్టీయూహెచ్ పరిధిలో 25 ఆపైన క్రెడిట్లు సాధించిన విద్యార్థులు రెండో ఏడాదికి ప్రమోట్ అవుతున్నారు. అదే ఓయూ పరిధిలో 49 క్రెడిట్లు సాధించినా డిటెన్షన్ అవుతున్నారు. ప్రమోట్ కావాలంటే 50 క్రెడిట్లు సాధించాల్సిందే. ఇదే అంశాన్ని ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ ప్రస్తావించారు. విశ్వవిద్యాలయాల్లో వేర్వేరు డిటెన్షన్ విధానాన్ని అనుసరించడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారని ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ప్రస్తుత విద్యాసంవత్సరానికి ప్రభుత్వం సడలింపు ఇచ్చింది. వచ్చే విద్యాసంవత్సరంలో ఇంజినీరింగ్ విద్యలో కీలక మార్పులు తేవాలని భావిస్తున్నది. అందులో భాగంగానే అన్ని వర్సిటీల పరిధిలో 160 క్రెడిట్స్ ఉండాలని ఉన్నత విద్యామండలి నివేదికను రూపొందిస్తున్నది. కామన్ సిలబస్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నది. డిటెన్షన్ లేదా ప్రమోట్ కావడానికి అన్ని వర్సిటీల పరిధిలో ఒకే రకమైన విధానం ఉండేలా క్రెడిట్స్ ఉండాలని భావిస్తున్నది. దీనిపై ఉన్నత విద్యామండలి, ఓయూ, జేఎన్టీయూహెచ్, కేయూ, ఎంజీయూ అధికారులు సమాలోచన చేస్తున్నారు. ఏకాభిప్రాయం వచ్చాక నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తారు. ప్రభుత్వం ఆమోదించగానే వచ్చే విద్యాసంవత్సరం ఈ నిర్ణయాలను అమలు చేసే అవకాశమున్నది. ఇంకోవైపు ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రస్తుతం ఇంటర్న్‌షిప్ అమల్లో ఉన్నది. దాన్ని కొనసాగిస్తూనే విద్యార్థులు క్షేత్రస్థాయిలో పర్యటించేలా ఉన్నత విద్యామండలి సమాలోచన చేస్తున్నది. పరిశ్రమలతో అనుసంధానం చేస్తూ ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలని భావిస్తున్నది. దాంతోపాటు ప్రాజెక్టు వర్క్, ఎక్స్‌పీరియెన్స్ లెర్నింగ్ వంటి వాటిని కూడా అమలు చేయాలని అధికారులు సమాలోచన చేస్తున్నారు. కోర్ బ్రాంచీలైన సివిల్, మెకానికల్ వంటి కోర్సుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డాటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి వాటిని కూడా సబ్జెక్టులుగా చేర్చాలని భావిస్తున్నారు. దానివల్ల కోర్ బ్రాంచీల్లో కూడా ఎక్కువ మంది విద్యార్థులు చేరేందుకు అవకాశముంటుందని ఆలోచన చేస్తున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు..ఆ పాఠశాలలకు స్థలాలను కేటాయించండి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి స్థలాలను వీలైనంత త్వరగా గుర్తించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పాఠశాలల కోసం స్థలాల ఏర్పాటుపై ఆరా తీశారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సూచించారు. స్థలాలు కేటాయించిన వెంటనే అనుమతులకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలలకు కేటాయించిన స్థలాలు అనువుగా ఉన్నాయో లేదో పరిశీలించాలని, అధికారులను ఆదేశించారు. అనువుగా లేనిచోట ప్రత్యామ్నాయ స్థలాలను చూడాలని అధికారులను ఆదేశించారు. వారం రోజుల్లో దీనిపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. 105 స్థానాల్లో రెండేళ్లలో పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

# ప్రధాని మోడీ కులంపై సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రధాని నరేంద్ర మోడీ కులంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోడీ బీసీ కాదని.. కన్వర్టెడ్ అని అన్నారు. 2002 వరకు ఉన్నత వర్గాల్లో మోడీ ఉండేవాళ్లని.. మోడీ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీల్లో కలిపారని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ప్రధాని మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదు.. అన్నీ తెలుసుకునే మాట్లాడుతున్నానని అన్నారు. ఇక మీరే ఆలోచించుకోండి అని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. పేదల ఆత్మగౌరవం కోసం ఇళ్లు కట్టిస్తున్నాం. డబుల్ బెడ్‌రూమ్ పేరుతో కేసీఆర్ ప్రజలను మోసం చేశారు. ఆయన మోసం చేశారు కాబట్టే ప్రజలు మనకు అధికారం ఇచ్చారు. స్థానిక సంస్థల్లో యూత్ కాంగ్రెస్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. పార్టీ కోసం పనిచేసే వారికే పదవులు ఇస్తాం. ఫ్లెక్సీలు కట్టి దండాలు పెట్టేవారికి పదవులు రావు. ఢిల్లీ నుంచి కాదు.. గల్లీ నుంచి వచ్చిన వారికే పదవులు ఇస్తాం. దేశంలోనే ఎవరూ చేయనంత రుణమాఫీ తెలంగాణ రైతాంగానికి చేశాం. బీఆర్‌ఎస్ పార్టీ ఒక దొంగల ముఠా అని మండిపడ్డారు. కేటీఆర్, హరీష్ రావు, కవిత, పోచంపల్లి వంటి దొంగలంతా అందులోనే ఉన్నారని హాట్ కామెంట్స్ చేశారు.

## మాజీ సీఎం దామోదరం సంజీవయ్యకు సీఎం రేవంత్‌రెడ్డి నివాళి



హైదరాబాద్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో సంజీవయ్య చిత్రపటానికి సీఎం రేవంత్‌రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు పటేల్ రమేష్‌రెడ్డి, మానాల మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యులు చారగొండ వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, తదితరులున్నారు.

# మోటార్లకు మీటర్లు పెట్టం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: విద్యుత్ సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం పెట్టిన షరతులకు తలొగ్గి వ్యవసాయ మోటార్ల దగ్గర మీటర్లు పెట్టబోమని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టంచేశారు. ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ఉత్తర, దక్షిణ ప్రాంతాల విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) సీఎమ్‌డీలు వరుణ్‌రెడ్డి, ముషారఫ్ ఫారూఖీ, టీజీట్రాన్స్‌కో జేఎమ్‌డీ శ్రీనివాసరావు తదితరులతో కలిసి ప్రజాభవన్‌లో రాష్ట్రంలో విద్యుదుత్పత్తి, డిమాండ్, పంపిణీపై ప్రజాభవన్‌లో ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. తమ ప్రభుత్వ ఏడాది పాలనలో ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేశామనీ, వచ్చే వేసవికాలంలో విద్యుత్ డిమాండ్ గరిష్టంగా పెరుగుతుందని అంచనా వేశామన్నారు. తాజాగా ఈనెల 10వ తేదీ రాష్ట్రంలో 15998 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదైనా, ఎక్కడా ఎలాంటి అవాంతరాలు లేకుండా సరఫరా చేశామని చెప్పారు.

## డీఎస్పీ ప్రణీత్ రావుకు బెయిల్ మంజూరు

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో డీఎస్పీ ప్రణీత్ రావుకు బెయిల్ మంజూరు అయ్యింది. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది నాంపల్లి సెషన్స్ కోర్టు. లక్ష రూపాలతో పాటు రెండు పూచికత్తులు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ కేసులో ఇప్పటికే ఏఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీజీపీ రాధాకిషన్ రావు బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే.

# సబ్ కమిటీ చైర్మన్ మంత్రి ఉత్తమ్ తో మాల సంఘాల నేతల బేటి..

## మాలలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసిన మాల మానాడు నాయకులు





అమృత్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణ లో సమ న్యాయం లేదని మాలలకు తీవ్ర నష్టం చేసేలా ఉందని, 2011 జనాభా లెక్కలు కాకుండా ప్రస్తుత లెక్కలు తీసుకోవాలని, 2011 లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఆంధ్ర మాలలు ఉద్యోగాలలో కొంత ఎక్కువగా లబ్ధి పొంది ఉన్నందున ఆడేట తీసుకోవటం తో మాలలకు నష్టం జరిగిందని, అసలు తెలంగాణలో మాలల కంటే మాదిగలే అభివృద్ధి చెంది ఉన్నారని, అందుకు 2014 నుండి 2024 వరకు తెలంగాణలో విద్య , ఉద్యోగాలు, భూములు, సంక్షేమ పథకాలలో ఎవరు ఎక్కువ లబ్ధి పొందింది తేటతెల్లం అవుతుందని ప్రస్తుత ఎంపారికల్ డేటా తీసుకోవాలని కోరారు సుప్రీం కోర్టు వర్గీకరణను కులాల వారీగా చేయాలని చెప్పలేదని, వెనుకబాటు తనాన్ని మాత్రమే ప్రాతిపదిక తీసుకోవాలని చెప్పిందని అత్యంత వెనుకడిన కులాలను గ్రూప్ 1 లో చేర్చి వారికి 3 శాతం, తెలంగాణ లో వెనుకబాటుకు గురైన మాలలను గ్రూప్ 2 లో చేర్చి 6 శాతం, మాదిగలను గ్రూప్ 3 లో చేర్చి 6 శాతం రిజర్వేషన్లు

**ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన మాల మానాడు నాయకులు**

కల్పించాలని డిమాండ్ చేశారు 2011 జనాభా లెక్కలు,వర్గీకరణకు తీసుకున్న జనాభా లెక్కల కు మధ్య తేడా ఉన్నందున, ఇలాంటి అనేక విషయాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించి అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా చూస్తామని చెప్పి మీ సూచనలను కమీషన్ దృష్టికి కూడా తీసుకెళ్ళమని వారు సూచించటం జరిగింది మంత్రి ఉత్తమ్ గారితో సమావేశమైన మాల సంఘాల జేఏసీ చైర్మన్ జి చెన్నయ్య, కన్వీనర్ సర్వయ్య , కో చైర్మన్ లు బూర్గుల వెంకటేశ్వర్లు, చెరుకు రాంచందర్, కరణం కిషన్, గోపోజు రమేష్, మసాడే లక్ష్మి నారాయణ, ఆవుల సుధీర్, దాసరి విశాల్, శ్రీమతి సరళ, శ్రీమతి రమ తదితరులు ఉన్నారు

# దేశ రక్షణలో అమరవీరుల త్యాగాలు మరువలేనివి: మాజీ మంత్రి జోగు రామన్న



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ దేశ రక్షణలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. పుల్వామా దాడిలో అమరులైన జవాన్లకు ఆయన ఘన నివాళి సమర్పించారు. పార్కులో గల అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరముందని పేర్కొన్నారు.

# బాలశక్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ శుక్రవారం పెంబి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ భద్రతపై, తదితర బ్యాంకింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ మాట్లాడుతూ, విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచే ఆర్థిక అక్షరాస్యత, సైబర్ భద్రత, బ్యాంకింగ్ కార్యకలాపాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నిత్య జీవిత కార్యకలాపాల్లో భాగంగా బ్యాంకులో అందించు వివిధ సేవలు, బ్యాంకులో అందించు రుణాలు, రిజర్వు బ్యాంకు పని తీరు, అన్ని రకాల ఫారముల గురించి వివరాలను విద్యార్థులకు తెలిపారు. నేటి కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్న తరుణంలో విద్యార్థులంతా సైబర్ భద్రతకు సంబంధించి అంశాలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.







అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులందరికీ నాణ్యమైన చదువుతో పాటు మెరుగైన వసతులను కల్పించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని ఇంద్రానగర్ లో గల ప్రభుత్వ వెనకబడిన తరగతుల బాలుర కళాశాల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, విద్యార్థుల వసతి గృహాలు, వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, రీడింగ్ రూమ్ పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహ నిర్వహణకు సంబంధించి అన్ని రకాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. విద్యార్థులందరికీ స్వయంగా భోజనాన్ని వడ్డించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి బాగోగులను తెలుసుకున్నారు. విద్యార్థులందరికీ అన్నిపూటల మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. విద్యార్థుల చదువుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ, ఖచ్చితమైన సమయపాలన పాటిస్తూ చక్కగా చదువుకొని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి డి.శ్రీనివాస్, సహాయ వెనుకబడిన తరగతుల అధికారి కె. సత్యనారాయణ రెడ్డి, వసతిగృహ వార్డెన్ యోగేశ్వర్, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ లో విధులు బహిష్కరించి.. నిరసన తెలిపి

ఆదిలాబాద్ : అమృత్ తెలంగాణ: రంగారెడ్డి ఎల్బీనగర్ లో కోర్టులో న్యాయమూర్తిపై ట్రయల్ నిందితుడు దాడి చేయడం పోలీసుల వైఫల్యమే కారణమని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రాల నగేష్ అన్నారు. న్యాయమూర్తిపై దాడిని ఖండిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి నిరసన చేపట్టారు. నిందితుడిపై చర్యలు తీసుకోవడంతో పాటు భద్రత చర్యలు కట్టుదిట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎర్రాల నగేష్ మాట్లాడుతూ%% బహిరంగ కోర్టులో ట్రయల్ నిందితుడు రంగారెడ్డి ఎల్బీ నగర్ 9వ అదనపు జడ్జిపై చెప్పుతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గతంలో కూడా దాడులు జరిగిన సందర్భంగా న్యాయవాద రక్షణ చట్టం తీసుకురావాలని పలుమార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవించిన ఎలాంటి ఫలితం లేకుండా పోతుతందన్నారు. దాని కారణంగా దాడులు జరుగుతున్నాయన్నారు. పోలీసుల భద్రత వైఫల్యాం కారణంగానే కోర్టులో న్యాయమూర్తిపై దాడి జరిగిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో హైకోర్టు కూడా పోలీసులకు దిశ నిర్దేశం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చందు సింగ్, అబ్దుల్లా ఖాన్, డీఎస్పీ శర్మ, అమరేందర్ రెడ్డి, ప్రదీప్ సర్కార్, దీలిప్ దేశముక్, బోల్లరం సుదీర్, మహేందర్, కాప్రే రవీందర్, గంగారెడ్డి పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని పెండ్లి కొడుకు మృతి..

**పెండ్లి జరుగుతున్న సంతోషంలో కుటుంబ సభ్యులు.. పెద్దలు కుదిరించిన పెండ్లి ఇష్టం లేక ఆత్మహత్య...**

నిర్మల్ జిల్లా కుబిర్ ఫిబ్రవరి 14 అమృత్ తెలంగాణ కుబీర్, జరిగిన సంఘటన గురించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుబీర్ మండలంలోని బెల్గాం తాండ, గ్రామానికి చెందిన జాదవ్ రోహిదాస్, 30, ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు పెద్దలు పెళ్లి సంబంధం కుదర్చాదంతో ఆ కుటుంబంలో పెండ్లి సందడి మొదలైంది ఎంతో సంతోషంగా బంధువులకు శుభలేఖలు పంపి సంతోషంతో ఉన్న కుటుంబంలో విషాదం నేలకు0ది నచ్చని సంబంధాన్ని కుదర్చి నాకు అన్యాయం చేస్తున్నారన్న ఉద్దేశంతో మనస్థాఫమ్ చెంది పెళ్లి సమయం దగ్గర పడుతుండడంతో పెళ్లి ఇష్టం లేక చేనులో ఇప్పచెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందడం జరిగిందని ఎస్సై రవీందర్, తెలిపారు కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలు పెట్టమని తెలిపారు



మృతి చెందిన యువకుడు పంచనామా నిర్వహిస్తున్న పోలీసులు

# మరో రెండు విమానాల్లో భారతీయులు!..

## అమృత్సర్ లో దించడం పై పంజాబ్ ఆగ్రహం... గుజరాత్ లో దించాలని సూచన




అమృత్ తెలంగాణ అమెరికా నుంచి అమృత్సర్‌కు రప్పిస్తుండడంపై పంజాబ్ ఆగ్రహం వాషింగ్టన్ : సరైన పత్రాలు లేకుండా ఉంటున్న వలసదారులను స్వదేశాలకు పంపించే కార్యక్రమం చేపట్టిన అమెరికా.. మరో రెండు విమానాల్లో భారతీయులను పంపించనున్నట్టు సమాచారం. ఈ నెల 15న వచ్చే విమానంలో 170 నుంచి 180 మంది, ఆ తర్వాత మరొక దాంట్లో మరింత మందిని తీసుకువచ్చే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. సరైన పత్రాలు లేకుండా నివసిస్తున్న వలసదారులను స్వదేశాలకు పంపడంలో భాగంగా 104 మంది భారతీయులను ఈ నెల 5న భారత్‌కు తీసుకొచ్చారు. ఈ వ్యవహారంపై భారత విదేశాంగశాఖ స్పందిస్తూ.. అమెరికా బహిష్కరణ తుది జాబితాలో మరో 487 మంది భారతీయులున్నట్లు తమ వద్ద సమాచారం ఉందని తెలిపింది. వీరంతా త్వరలోనే వెనక్కి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. గతంలోనూ వలసదారులను తిరిగి స్వదేశాలకు పంపించే ప్రక్రియ జరిగిందని భారత ప్రభుత్వం వెల్లడించింది. గత 15 ఏళ్లలో 15,756 మంది భారతీయులు వెనక్కి వచ్చారని తెలిపింది. 2009లో ఈ సంఖ్య 734గా ఉండగా, 2019లో గరిష్ఠంగా 2042 మందిని తిరిగి పంపించిందని పేర్కొంది.



అమృత్ తెలంగాణ బ్యూరో సీనియర్ రిపోర్టర్ కేఎల్ రాములు,

పంజాబ్ ఆగ్రహం

వలసదారులను తీసుకొచ్చే విమానాలు అమృత్సర్‌లో దించడంపై పంజాబ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. పంజాబ్ ప్రతిష్ఠను దిగజార్చాలనే ఉద్దేశంతోనే వలసదారులతో వచ్చే విమానాలను కేంద్రప్రభుత్వం అమృత్సర్‌లో దించుతోందని పంజాబ్ ఆర్థికశాఖ మంత్రి హర్పాల్ సింగ్ చీమా అన్నారు. హర్యాణా, గుజరాత్ రాష్ట్రాలకు ఎందుకు తరలించడం లేదని ప్రశ్నించిన ఆయన.. ఈ విమానాలను అహ్మదాబాద్‌లో ల్యాండింగ్ చేయాలని అన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల నూతన ఇన్చార్జిగా మీనాక్షి నటరాజన్ నియామకం

అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్‌గా ఉన్న దీపాదాస్ మున్షిపై వేటు పడింది. ఆమె పనితీరుపై సీఎం రేవంత్‌రెడ్డితో పాటూ ముఖ్యనేతలు అసంతృప్తిగా ఉన్నారన్న వార్తలకు బలం చేకూరుస్తూ ఆమెను పదవి నుంచి తప్పించారు.. దీపాదాస్ మున్షి స్థానంలో మరో మహిళా నేత మీనాక్షి నటరాజన్‌ను నియమిస్తూ ఏఐసీసీ ఉత్వర్వులు జారీ చేసింది ..కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత 2023 డిసెంబర్‌లో దీపదాన్ మున్షీని తెలంగాణకు ఇంఛార్జ్‌గా బాధ్యతలు చేపట్టారు. మీనాక్షి నటరాజన్ విషయానికి వస్తే... ప్రస్తుతం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బృందంలో కీలకంగా ఉన్నారు. మీనాక్షి




నటరాజన్ తన రాజకీయ జీవితాన్ని మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐతో ప్రారంభించారు. ఆమెను కాంగ్రెస్ నాయకత్వం.. 2008లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించింది. 2009 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ ఆమెను మందసౌర్ నుంచి పోటీకి దింపింది. అక్కడ ఆమె విజయం సాధించారు. అయితే ఆ తర్వాత మీనాక్షి నటరాజన్.. వరుసగా 2014, 2019 లోక్‌సభ ఎన్నికలలో అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు.

# ప్రతి ఒక్కరు ఆధార్ కార్డును కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ శుక్రవారం సాయంత్రం హైదరాబాదు ప్రాంతీయ ఆధార్ కార్యాలయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ఆధార్ కేంద్రాలలో సులువుగా ఆధార్ నమోదు, పేరు, చిరునామ తదితర వివరాలు మార్పులు, చేర్పులు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రంలోని బ్రహ్మపురి లో గల ప్రధాన తపాలా కార్యాలయంలో పూర్తిస్థాయి ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకొని నూతన ఆధార్ కార్డు, ఆధార్ లో మార్పు చేర్పులు చేసుకోవచ్చునని తెలిపారు. ఆధార్ సేవలలో సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇప్పటికే జిల్లాలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులలో ఆధార్ సేవా కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రుల్లో శిశువులు జన్మించిన వెంటనే వారి తల్లిదండ్రుల నుంచి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు తీసుకొని శిశువులకు తగు ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు కలిగి ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆధార్ కార్డులలో మార్పులు చేర్పులకు సంబంధించి సేవలను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. త్వరలోనే ప్రత్యేక శిబిరాలను ఏర్పాటుచేసి, ఆధార్ కార్డులలో తప్పుగా ముద్రించబడిన వివరాలను సరిచేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని పాఠశాలలను విద్యార్థుల యొక్క ఆధార్ కార్డులలో తప్పులు ఉన్నట్లుగా గుర్తిస్తే వాటిని సరి చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిఈఓ పి. రామారావు, పోస్ట్ మాస్టర్ వెంకటరావు, డిటిడివో అంబాజీ, సిడిపివో నాగలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష, పిఎం.శ్రీ నిధుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులను కల్పించాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అధికారులను ఆదేశించారు.





అమృత తెలంగాణ నిర్మల్ న్యూస్ : శుక్రవారం సాయంత్రం హైదరాబాదు నుంచి రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన సమగ్ర శిక్ష, పి.ఎం.శ్రీ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ, పాఠశాలల్లో అవసరమగు మౌలిక సదుపాయాలన్నీ సమకూర్చుకోవాలన్నారు. జిల్లాలకు విడుదలైన నిధులు, నిధులతో చేపట్టిన పనులు, మిగిలి ఉన్న నిధులకు సంబంధించిన వివరాలను కలెక్టర్ లను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో సివిల్ వర్క్స్, క్రీడా సామాగ్రి, విద్యార్థులచే పలు కార్యక్రమాల నిర్వహణకు ఈ నిధులను వినియోగించాలన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, పి ఎం సమగ్ర శిక్ష నిధుల ద్వారా ఇప్పటికే జిల్లాలోని ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలల్లో పలు కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు క్రీడోపకరణాలు, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేలా ప్రత్యేక సామగ్రి కొనుగోలు చేయాలన్నారు. సమగ్ర శిక్ష, పీఎం.శ్రీ నిధులను వినియోగిస్తూ పాఠశాలల్లో పలు రకాల ప్రత్యేక దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఈవో పి. రామారావు, ఏఎస్ సి లింబాద్రి, విద్యాశాఖ అధికారులు రాజేశ్వర్, వెంకటరమణ, శ్రావణి లు, నర్సయ్య, మహేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. జిల్లాలో 10వ తేదీ నుంచి చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఉదయం పట్టణంలోని కలెక్టరేట్ చౌరస్తా రహదారి విభాగిని మధ్యలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు, అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలను నాటారు. విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచే పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షపై అవగాహన కలిగి ఉండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కలెక్టర్ అన్నారు. సమాజంలో మెరుగైన పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం ఆవశ్యకతను విద్యార్థులు కుటుంబ సభ్యులకు తెలియజేయాలన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికే పెద్ద ఎత్తున పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, పరిశుభ్రంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పట్టణాన్ని స్వచ్ఛ నిర్మల్ గా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిఈఓ పి. రామారావు, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డిఈ హరి భువన్, అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధి కొరకు పీఎంశ్రీ కింద మంజూరైన నిధులు సద్వినియోగం చేసుకొని పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా విద్యా శాఖ అధికారులను ఆదేశించారు .





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన 24 పాఠశాలలకు మంజూరైన నిధులను పాఠశాలల్లో వివిధ వసతుల కల్పన కు సత్వరమే వినియోగించాలని పాఠశాలల్లో తరగతి గదులు, కిచెన్ గార్డెన్, ఫీల్డ్ విజిట్, ఎల్ ఈ డీ లైటింగ్, తదితర పలురకాల పనులకు వినియోగించుకోవాలని సూచించారు. విద్యా శాఖ సెక్రటరి శుక్రవారం సమగ్ర శిక్ష , పీఎం ఫండ్స్ పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మాట్లాడుతూ ఎంపిక చేసిన పాఠశాలల్లో పీఎం శ్రీ పథకం నిధుల వినియోగం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి పై విద్యాశాఖ అధికారులను అడిగి తెలుసుకొని పీఎంశ్రీ పాఠశాలల్లో కేటాయించిన నిధులను సకాలంలో వినియోగించాలన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం తెలంగాణ బాలికల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాల ను సందర్శించి కిచెన్ షెడ్, డార్మెటరీ, , డైనింగ్ హాల్, తదితర వాటిని పరిశీలించి, పాఠశాల కు అవసరమైన మరమ్మత్తులు కొరకు అంచనాల నివేధిక సమర్పించాలని , ఇన్ కంప్లీట్ బిల్డింగ్ వివరాలను ప్రిన్సిపల్ లలితకుమారిని ఆదేశించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ ప్రత్యేక తరగతులను, అభ్యాస దీపిక లను వినియోగించుకొని, సబ్జెక్టుల వారీగా తెలియని విషయాలను తెలుసుకోవాలన్నారు. బాగా చదువుకొని పదిలో మంచి ఉత్తీర్ణత సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# శుక్రవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పైలెట్ ప్రజావాణి, ప్రజా ఫిర్యాదుల బహిరంగ విచారణ కార్యక్రమం పై స్టేట్ టీమ్ తో సమావేశం నిర్వహించారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం లో మొదటగా అదిలాబాద్ జిల్లాలో జనవరి 27 నుండి ప్రారంభించిన ఇన్ఫర్మేషన్ ఫెసిలిటీ సెంటర్ (సమాచార మరియు సహాయ కేంద్రం IFC) ద్వారా ప్రజావాణి కార్యక్రమం మండలం లో అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరణ లో రెవిన్యూ, ఉపాధి హామీ, పెన్షన్, రేషన్ కార్డులు, త్రాగునీరు, విద్యుత్ సమస్యల పై దరఖాస్తులు ఆయా మండలాల్లో కార్యాలయ పనివేళల్లో అర్జీలను సమర్పణ కార్యక్రమం లో స్టేట్ టీమ్ రాజస్థాన్, జార?ండ్, బెంగుళూర్, హైదారాబాద్, యాదద్రి భువనగిరి, వికారాబాద్ , భువనగిరి, తదితర ప్రాంతాల నుండి కిసాన్ మిత్ర, సెంటర్ ఫర్ కలెక్టివ్ డెవలప్మెంట్, సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ, డిజిటల్ ఎంపవర్ ఫౌండేషన్, మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్, రైతు స్వరాజ్ వేదిక, సఫర్ ఇతర పౌర సమాజ సంస్థల నుండి 60 మందికి పైగా పౌర సమాజ వాలంటీర్లు ఆదిలాబాద్ కు వచ్చి జిల్లా పరిపాలన తో సహకరించడం జరిగింది. ఈ సందర్భంగా 17 పబ్లిక్ హియరింగ్ లు 9 రోజుల వ్యవధిలో (ఫిబ్రవరి 6-14) షెడ్యూల్ రూపొందించి ప్రతి పబ్లిక్ హియరింగ్ లో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా సజావుగా నిర్వహించడం జరిగిందని,మూడువారాల స్వల్పవ్యవధిలో పైలట్ జిల్లా పరిపాలన, పౌర సమాజ సంస్థలకు వారి ఫిర్యాదులను నమోదు చేయడంలో ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రజల ఫిర్యాదులను సకాలంలో నమోదు చేయడానికి పరిష్కరించడానికి పరిపాలనా యంత్రాంగం ఎంతో సహాయ సహకారాలు అందించారని , మండల స్థాయి పబ్లిక్ హియరింగ్ కు ప్రజలు ఎంతో ఆసక్తితో హాజరవడం హర్షణీయం అని, మాకెంతో ప్రోత్సాహాన్ని ఇచ్చిందని, ప్రతిచోటా ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసాయని స్టేట్ టీమ్ కలెక్టర్ కు వివరించారు మండల స్థాయి ప్రజావాణి లో ముఖ్యంగా ప్రజాపాలన దరఖాస్తులు గ్యాస్ సబ్సిడీ, గృహజ్యోతి 0 విద్యుత్ బిల్, రుణమాఫీ సమస్యలు, అటవీ హక్కుల సమస్యలు, రేషన్ పెన్షన్ డిలీట్ సమస్యలు పై మండల స్థాయిలో దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి కొన్ని అక్కడికక్కడే పరిష్కరించడం జరిగిందనీ తెలిపారు. దాదాపు 90 GRO లు ఈ ప్రక్రియలో నిమగ్నమై, విచారణకు ముందు ఫిర్యాదులను విచారించడం, విచారణలో ఫిర్యాదుదారుకు మధ్యంతర /లేదా తుది ప్రతిస్పందనను అందించడం తదనంతరం నమోదిత ఫిర్యాదులపై 30 రోజుల లోపు వ్రాతపూర్వక చర్య తీసుకున్న నివేదికను అందించడం వంటి విధానాలపై దృష్టి సారించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కిసాన్ మిత్ర రాష్ట్ర కో ఆర్డినేటర్ హర్ష , కిసాన్ మిత్ర టీమ్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# నిర్మల్ పోలీస్.... మీ పోలీస్.



**అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్**

అలేఖ్య కేసులో మిగిలిన వారికి కూడా శిక్ష పడాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకీ షర్మిల ఐపీఎస్ ను కలిసిన బాధిత కుటుంబీకులు. గత ఏడాది సంచలనం సృష్టించిన అలేఖ్య హత్య కేసులో నిందితుడైనటువంటి A1 జూకింది శ్రీకాంత్ కు బుధవారం జీవిత ఖైదు పాటు రూ.1000 జరిమాన ను విధిస్తూ నిర్మల్ జిల్లా కోర్టు తీర్పు వెల్లడించింది , ఇందులో భాగంగా బాధితురాలి కుటుంబ సభ్యులు నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్ ని కలవడం జరిగింది, A1 కి మాత్రమే శిక్ష పడ్డది, కానీ అట్టి కేసులో హత్యకు కారణమైన ఎ2 మరియు ఎ3 లకు ఎలాంటి శిక్ష వేయకుండా వదిలేశారు

అని వారికి కూడా సరైన శిక్ష విధిస్తేనే తమ కుటుంబానికి సరైనా న్యాయం జరుగుతుంది మరియు వారి వల్ల తమ కుటుంబానికి ప్రాణ హాని ఉంది అని ఎస్పీ గారితో బాధిత కుటుంబం పేర్కొనడం జరిగింది. వెంటనే ఎస్పి స్పందించి ఈ కేసు విషయం లో హైకోర్టు లో అప్పీల్ చేస్తాము అని హామి ఇవ్వడం జరిగింది.

# ఎస్సీ రిజర్వేషన్ పెంచాలి మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్




## మాట్లాడుతున్న మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మరియు మాల సంఘం ఉప కులాలు నేతలు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ పెంచాలి మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ వర్గీకరణ కోసం పర్యటించిన షమీం అక్తర్ ఏక సభ్య కమిషన్ రిపోర్ట్ను మాలలు మరియు మాల జాతి ఉపకులాలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలుపుతూ ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా నిర్ణయించడాన్ని తీవ్రంగా నిరసిస్తూ, మాల, ఉ పకులాలు అసెంబ్లీలో ప్రవేశపెట్టినటువంటి ఎస్సీ వర్గీకరణ ప్రతులను ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని దహనం చేయడం జరిగింది. 2025 జనాభా ప్రకారం ఎస్సీ కులగనున చేసి మాల జాతి జనాభాను గుర్తించాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు కొప్పుల రమేష్, పాశం రాఘవేంద్ర, ప్రజ్ఞ కుమార్, నాగరావ్,విట్టల్ కాంతారావు,పుష్ప, దయాశీల.... మొదలగు వారు పాల్గొన్నారుతెలంగాణ రాష్ట్రంలో %బాజ% కుల వర్గీకరణ కోసం పర్యటించిన షమీం అక్తర్ ఏక సభ్య కమిషన్ రిపోర్ట్ను మాలలు మరియు మాల జాతి ఉపకులాలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలుపుతూ ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా నిర్ణయించడాన్ని తీవ్రంగా నిరసిస్తూ, మాల, మాల ఉ పకులాలు అసెంబ్లీలో ప్రవేశపెట్టినటువంటి ఎస్సీ వర్గీకరణ ప్రతులను ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని దహనం చేయడం జరిగింది. 2025 జనాభా ప్రకారం ఎస్సీ కులగనున చేసి మాల జాతి జనాభాను గుర్తించాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు కొప్పుల రమేష్, పాశం రాఘవేంద్ర, ప్రజ్ఞ కుమార్, నాగరావ్,విట్టల్ కాంతారావు,పుష్ప, దయాశీల.... మొదలగు వారు పాల్గొన్నారు

# కేసీఆర్ బర్త్ డే.. ప్రతి కార్యకర్త మూడు మొక్కలు నాటాలి



ఆదిలాబాద్ :అమృత్ తెలంగాణ: హరితహారం పేరుతో తెలంగాణను ఆకుపచ్చగా మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని సామాజిక కార్యక్రమంలో భాగంగా వృక్షార్చన పేరుతో ప్రతి కార్యకర్త మూడు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా శుక్రవారం మాజీ మంత్రి పార్టీ కార్యాలయంలో మూడు మొక్కలు నాటి వృక్షార్చన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం ఈనెల 17న ఉందన్నారు. వేడుకలను ఆర్భాటంగా జరుపుకోకుండా పచ్చదానం పెంపొందించడంతో పాటు పర్యావరణంపై అవగాహన కల్పించేల ప్రతి ఒక కార్యకర్త మూడు మొక్కలు నాటాలన్నారు. తన వంతుగా పార్టీ కార్యాలయంలో మూడు మొక్కలు నాటడం జరిగిందన్నారు. వృక్షాలతో మానవ మనుగడ ఉందని, వాటిని పెంచుకుంటూ పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అజయ్, నారాయణ, సాజిదోద్దిన్, పండ్ల శ్రీను, మెట్టు ప్రహ్లాద్, నర్సింగ్, దాసరి రమేష్, ధమ్మపాల్, బుట్టి శివకుమార్ పాల్గొన్నారు.

# 40 వసంతాలు పూర్తిచేసుకున్న కామర్స్ కళాశాల



ఆదిలాబాద్ : అమృత్ తెలంగాణ:పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాల 40 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో శుక్రవారం కళాశాలలో ఫార్మేషన్ డే వేడుకను ఘనంగా నిర్వహించారు.కళాశాలప్రిన్సిపల్ డాక్టర్ అతిక్ బేగం అధ్యక్షతన ఈ కార్యక్రమం ప్రారంభం కాగా అదనపు కలెక్టర్ శ్యామలదేవిముఖ్యఅతిథిగాహాజరయ్యారు.ఆమెకు యాజమాన్యం విద్యార్థులుఘనంగా స్వాగతం పలికారు. ముందుగా కళాశాల ఆవరణలో ఎన్సిసి ఎన్ఎస్ఎస్, ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీవారిఆధ్వర్యంలోరక్తదానశిబిరాన్ని నిర్వహించారు. పలువురు విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం కళాశాల పూర్వ ప్రిన్సిపాళ్ళు నారాయణరావు, సంతోష్ కుమార్ లకు శాలువతో సన్మానించి వారి సేవలను కొనియాడారు.అంతకుముందు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. తోటి విద్యార్థుల ఈలలు కేకలు వేస్తూ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్శ్యామలాదేవిమాట్లాడుతూ గురువులవిశిష్టతను,గురుశిష్యులమధ్య సంబంధాన్ని తెలియజేశారు. గురువులను గౌరవించాలని విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. 41 వసంతంలోకి అడుగు పెడుతున్న నేపథ్యంలో కళాశాల సిబ్బందికి శుభాకాంక్షలుతెలిపారు. అనంతరం జేసిని, ప్రిన్సిపాల్ ను కళాశాల సిబ్బంది సత్కరించారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్రఘుగణపతి,ఎన్సిసి కేర్టేకర్ అధికారి చంద్రకాంత్ ఎన్సిసి ప్రోగ్రాం అధికారులు పృథ్వీరాజ్, ఉన్నారు.

# అంగన్వాడీలను వేధింపులకు గురిచేస్తున్న సూపర్వైజర్..



తొగుట :అమృత్ తెలంగాణ: అంగన్వాడి టీచర్లను, హెర్పలను వేధింపులకు గురిచేస్తున్న సూపర్వైజర్ పై చర్యలు తీసుకోవా లని సిఐటియు జిల్లా కోశాధికారి జి. భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మాట్లాడు తూ మండల కేంద్రంలోని అంగన్వాడి 3వ సెంటర్ లో పని చేస్తున్న హెల్పర్ లక్ష్మీకి సూపర్వైజర్ ఆమ్తుల్ విచిత్రమైన పద్ధతిలో మెమో జారీ చేసి వేదింపులకు పాల్పడుతున్నదని ఆరోపించారు. సెంటర్ లొ గ్రోత్ మిషను పైన దుమ్ము పడిందని దీనివల్ల నువ్వు సరైన పని చేయడం లేదని మేమొ జారీ చేయడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. అంతే కాకుండా అంగన్వాడీ హెల్పర్ లక్ష్మీకి సంబంధించిన వ్యక్తిగత ఫోనును బలవంతంగా లాక్కొని నువ్వు రోజు ఎవరెవరికి ఫోన్ చేస్తున్నావు నాకు సమాచారం కావాలని అక్రమంగా ఫోన్ నుండి వ్యక్తిగత స్వేచ్ఛను హరించడం ఇది పూర్తిగా చట్టా విరుద్ధమని అన్నారు. ఈవ్యక్తిగత స్వేచ్ఛను హరించే హక్కు ఎవరికీ లేదని గుర్తు చేశారు. వ్యక్తి గత స్వేచ్ఛను హరించిన సూపర్వైజర్ పై జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఇలాగే కక్ష సాధింపుతో మరోకరికి ఇదే పద్ధతిలో మెమో జారీ చేసి వేధింపు లక పాల్పడిందని మండిపడ్డారు. సూపర్ వైజర్ కు ఇది అలవాటుగా మారుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో, గురువారం సూపర్వైజర్ ఇచ్చిన మేమోలను సిఐటియూ గా ఓపికతో, సహనంతో పరిష్కారం చేస్తున్నామని మా సహనాన్ని ఐసిడి ఎస్ అధికారులు పరీక్షించాలనుకుంటే ప్రత్యక్ష పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. హెల్ప ర్ లక్ష్మీని బెదిరిస్తూ అంగన్వాడి సెంటర్ లోకి కూర గాయలు, సబ్బులు, ఇతర వస్తువులను నువ్వు కూడా కొనుగోలు చేయాలని బెదిరించడం ఏమిట ని ప్రశ్నించారు. గతంలో సూపర్ వైజర్ తన భర్తతో టీచర్లను బెదిరించిన సందర్భాలు ఉన్నాయని ఈ విధంగా వ్యక్తిగత కక్షలతో సూపర్వైజర్ పని విధా నం పూర్తిగా ఐసిడిఎస్ కు విరుద్ధంగా ఉందని ఎద్దే వా చేశారు. ఇలాంటి సూపర్ వైజర్ వలన నిరు పేద లకు అన్యాయం జరుగుతుందని అవేదన వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ అనేది బడుగు బలహీన వర్గాల ప్రజల పౌష్టికాహార అభివృద్ధి, మాత శిశు మరణాల తగ్గింపు కోసం చైతన్యం చేయాల్సిన సూపర్వైజర్ మేమోలతో అంగన్ వాడీలో నిర్వీ ర్యం చేసేందకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు. అనైక్యతను సృష్టిస్తూ బెదిరింపులకు పాల్పడుతుం దని, ఈ బెదిరింపులను వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. ఆయా లక్ష్మికి మంజూరు చేసిన మెమోను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాం డ్ చేశారు. లేని యెడల ప్రాజెక్టు స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలకు సిద్ధపడతామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సతీష్, స్వామి తదితరు లు పాల్గొన్నారు.

# కల్లుగీత సహకార సంఘం అధ్యక్షుడిగా ఆరేపల్లి వెంకటేష్ గౌడ్

అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: అశ్వారావుపేట కల్లుగీత సహకార సంఘం ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు.అధ్యక్షుడిగా ఆరేపల్లి వెంకటేష్ గౌడ్ (గోవింద్ ) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎలక్షన్ ఆఫీసర్ కె. రమేష్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ ఎన్నిక లో అధ్యక్షుడి గా ఆరేపల్లి వెంకటేష్ గౌడ్ (గోవింద్), కార్యదర్శిగా మోర్ల దుర్గారావు గౌడ్, ఉపాధ్యక్షుడు గా ఆరేపల్లి రామ గౌడ్ ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో అశ్వారావుపేట పట్టణ గౌడ పెద్దలు ఆరేపల్లి సాంబశివరావు,నాయుడు శ్రీను,ఆరేపల్లి సత్యనారాయణ,ఆరేపల్లి కొండయ్య, బుర్ర నాగరాజు, పి.మురళి, బి. అంజయ్య, బి. వెంకన్న బాబు, కల్లుగీత వృత్తిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఆరేపల్లి గోవింద్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన అవకాశాన్ని పెద్దల,తోటి సభ్యుల సహకారంతో కలిసి పని చేస్తానని, తమ సంఘం పరిధిలో ఉన్న కల్లు గీత వృత్తి దారులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అమలకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.పట్టణ గౌడ పెద్దలు మాట్లాడుతూ కల్లుగీత వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమైనా ఉంటే తమ నూతన అధ్యక్షుడికి తెలియజేయాలని కోరారు, పట్టణంలో



తాటి చెట్లు కనుమరుగు అవుతున్న నేపథ్యంలో కల్లుగీత వృత్తి దారులకు ప్రభుత్వం తాటి చెట్లు పెంచుకోవడానికి స్థలం కేటాయించాలని, అలాగే 50 సంవత్సరాలు దాటిన కల్లుగీత వృత్తి దారులకు పెన్షన్ అమలు చేయాలని,చెట్టు మీద నుండి కింద పడ్డ కల్లుగీత వృత్తి దారులకు హాస్పటల్ కి అయ్యే ఖర్చు, సహజ మరణం కి కూడా బీమా కల్పించాలి డిమాండ్ చేసారు.

# తప్పిదాలను సరి చేసి సీలింగ్ భూమీ పేదలకు ఇవ్వాలి



హుస్నాబాద్ :అమృత్ తెలంగాణ: ధరణి పోర్టల్ లో జరిగిన తప్పిదాలను సరిచేసి నిరుపేదలకు సీలింగ్ భూములను ఇవ్వాలని ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు సదన్ మహరాజ్ అన్నారు. హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 98 లో నంబర్ లో ధరణి పోర్టల్ లో తప్పిదాలు జరిగాయని వెంటనే సవరించాలని శుక్రవారం ధర్మ సమాజ పార్టీ నాయకులు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో నిరుపేదల ఉండవలసిన తొమ్మిదేకరాల ఆరు గంటలు అగ్రకులాల రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, భూస్వాముల పేరిట 6-38 గుంటల సీలింగ్ భూమి పట్టా పొందినట్లు తెలిపారు. ఆ సీలింగ్ భూమిని పట్టాగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయం లో చొరవ తీసుకొని రెవెన్యూ అధికారుల చేత విచారణ చేసి ఆ గ్రామంలో ఉన్నటువంటి నిరు పేదలకి ఆ భూమిని పంచి ఇవ్వాలని ధర్మ సమాజ్ పార్టీ తరఫున కోరుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సదన్ మహరాజ్, జిల్లా నాయకులు బుగ్గ రాజు, యెల్లన్న, సతీష్ లు పాల్గొన్నారు.

# చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు ..

హుస్నాబాద్ :అమృత్ తెలంగాణ: ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హుస్నాబాద్ ఎస్ ఐ తోట మహేష్ అన్నారు. హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో గురువారం రాత్రి గ్రామస్తులకు రాబోవు ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని అవగాహన కల్పించారు. ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు



సహకరించాలని సూచించారు. ప్రజల రక్షణ, సెన్సాఫ్ సెక్యూరిటీ, సీసీ కెమెరాల ఏర్పాటు పై మాట్లాడారు. ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.


# గ్లామర్ షోలో నిన్ను కొట్టేవారే లేరు 'మృణాల్'



2019లో వచ్చిన 'సూపర్ 30' సినిమాలో హృతిక్ రోషన్ సరసన నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. మృణాల్ ఠాగూర్.. తన టాలెంట్, అందం, అద్భుతమైన అభినయంతో సినీ ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు అందుకున్న నటి. టెలివిజన్ ద్వారా కెరీర్ ప్రారంభించిన ఆమె, హిందీ టీవీ సీరియల్స్‌లో మెరిసి, సినిమాల వైపు అడుగులేశారు. ఆమె నటనతో మెప్పించి, అతి తక్కువ కాలంలోనే బాలీవుడ్‌లో వరుస ఛాన్స్ లు అందుకుంది. 2019లో వచ్చిన 'సూపర్ 30' సినిమాలో హృతిక్ రోషన్ సరసన నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు ఇక బాలీవుడ్‌లో అనంతరం అమ్మడు పలు వెబ్ సీరీస్ లలో కూడా మంచి క్రేజ్ అందుకుంది. అనంతరం మెల్లగా టాలీవుడ్‌లోనూ అడుగు పెట్టారు. తెలుగులో ఆమె చేసిన తొలి చిత్రం 'సీతారామం' ఏ స్థాయిలో సక్సెస్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. హను రాఘవపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో దుల్కర్ సల్మాన్ సరసన ఆమె 'సీత' పాత్రలో అదరగొట్టారు. ఈ మూవీతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఇన్ని సినిమాలు చేయడమెలా? ఆ సినిమా తరువాత బాలీవుడ్‌లో కూడా ఆమెకు మంచి ఆఫర్లు వచ్చాయి. 'సీతారామం' తర్వాత మృణాల్ టాలీవుడ్‌లో వరుస సినిమాలతో బిజీగా మారింది. నాని హీరోగా నటించిన 'హాయ్ నాన్న' మూవీలో కూడా ఆమె ప్రధాన పాత్రలో కనిపించారు. ఈ మూవీ మరో హిట్ కావడంతో మృణాల్‌కు టాలీవుడ్‌లో మరింత క్రేజ్ పెరిగింది. ఆమె నటన, ఎమోషనల్ స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తాజాగా మృణాల్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలు షేర్ చేశారు. అందులో ఆమె తెల్లటి కలర్‌లో రంగుల డిజైన్ ఉన్న లాంగ్ గౌన్‌లో చాలా అందంగా మెరిసిపోతున్నారు. ఆమె సింపుల్ స్టైల్, క్యూట్ లుక్స్ అభిమానులను ఆకట్టుకున్నాయి. బ్యాక్‌లెస్ డ్రెస్‌లో ఆమె క్యూట్ అండ్ క్లాసీగా కనిపించారు. మేకప్ కూడా సింపుల్‌గా, నేచురల్ గ్లోతో ఉన్నది. ఫ్యాన్స్ ఈ స్టిల్స్‌పై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. ప్రస్తుతం మృణాల్ టాలీవుడ్ బాలీవుడ్‌లో పలు ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉన్నారు. సన్ ఆఫ్ సర్దార్ సినిమాతో పాటు మరో మూడు హిందీ సినిమాలు ఆమె చేతిలో ఉన్నాయి. ఇక అడివి శేష్ తో డెకయిట్ అనే సినిమా చేస్తోంది.

# కృతి శెట్టి వాలెంటైన్ వైబ్స్.. పొట్టి గౌనులో ఇలా.


. టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కృతి, తెలుగుతో పాటు తమిళ చిత్రాలపై కూడా దృష్టి పెట్టింది. క్యూట్ హీరోయిన్ కృతి శెట్టి, 'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌లో సాలీడ్ ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. తొలి సినిమాతోనే సెన్సేషన్ క్రియేట్ చేసిన కృతి తన లుక్స్‌తో యూత్‌లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ను సంపాదించుకుంది. ఆ తర్వాత బంగార్రాజు, శ్యామ్ సింగరాయ్, ది వారియర్ వంటి చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకుల మరింత దగ్గరైంది. టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కృతి, తెలుగుతో పాటు తమిళ చిత్రాలపై కూడా దృష్టి పెట్టింది. ఇన్ని సినిమాలు చేయడమెలా? అయితే, వరుసగా వచ్చిన 'మాచర్ల నియోజకవర్గం, ది వారియర్, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, కస్టడీ వంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద అంతగా రాణించకపోవడం ఆమెకు కాస్త నిరాశని కలిగించింది. సక్సెస్ కోసం ఎదురు చూస్తున్న కృతి, ఇలాంటి స్లో ఫేజ్‌లో కూడా సోషల్ మీడియాలో తన స్టైలిష్ ఫోటోషూట్స్‌తో హవా చూపిస్తుంది. ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రెండింగ్‌లో నిలుస్తుంది. తాజాగా కృతి వాలెంటైన్స్ డే స్పెషల్‌గా వైట్ ఫ్లోరల్ గౌన్‌లో ఫోటోషూట్ చేసి ఇన్‌స్టాలో షేర్ చేసింది. ఈ స్టిల్స్‌లో ఆమె గ్లామర్ టచ్‌తో క్యూట్ లుక్స్ కనబరిచింది. పచ్చని పువ్వుల బొకే పట్టుకుని, స్వీట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ ఫోజులిచ్చింది. ముఖ్యంగా ఆమె చిరునవ్వు, సింపుల్ మెక్అప్ తో నేచురల్ లుక్‌లో కనిపించి ఫ్యాన్స్‌ను ఫిదా చేసింది. "వాలెంటైన్స్ డే లేదా గాలెంటైన్స్ డే మీరు ఏది సెలబ్రేట్ చేస్తున్నారు?" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్‌కి ఫ్యాన్స్ నుంచి రిప్లైలు వెల్లువలా వచ్చాయి. రాజకీయ నాయకుడిపై



బ్రహ్మానందం కామెంట్స్! కృతి సినిమాల్లో ప్రస్తుతం కాస్త స్లోగానే ఉన్నా, సౌత్‌లో కొన్ని ప్రాజెక్ట్స్‌లో చర్చలు జరుగుతున్నాయి. తమిళంలో ఒక బిగ్ హీరోతో నటించే అవకాశం ఉందని టాక్. అలాగే టాలీవుడ్‌లో ఒక ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కోసం కూడా ఆమెను అనుకుంటున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కృతి, తన నెక్స్ట్ మూవీస్‌తో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ ఫోటోషూట్‌తో కృతి మరోసారి ఫ్యాషన్ స్టేట్‌మెంట్ ఇచ్చింది. మరీ ఈ అందంతో అమ్మడు ఎలాంటి అవకాశాలు అందుకుంటుందో చూడాలి

# పుష్పరాజ్ కుమార్తె స్టన్నింగ్ లుక్

పావని కరణం .. ఇటీవల ఎక్కువగా వినిపిస్తున్న పేరు. తెలుగు ఫిలింసర్కిల్స్ లోను ఈ తెలుగమ్మాయి ప్రతిభ గురించి చర్చ సాగుతోంది. పావని కరణం .. ఇటీవల ఎక్కువగా వినిపిస్తున్న పేరు. తెలుగు ఫిలింసర్కిల్స్ లోను ఈ తెలుగమ్మాయి ప్రతిభ గురించి చర్చ సాగుతోంది. పుష్ప 1, పుష్ప 2 చిత్రాల్లో నటించిన పావని కరణం ఎంపిక చేసిన పాత్రకు పూర్తి న్యాయం చేసింది. అసలు ఇంటి పేరుతో ఒక ఐడెంటిటీ లేని పుష్పరాజ్ కి అన్న కూతురు కావేరిగా పావని నటించింది. అంతేకాదు సొంత అన్నయ్య అజయ్.. పుష్పరాజ్ ని అవమానిస్తుంటే, చివరికి అతడిని అన్ని అవమానాల నుంచి బయటపడేసే కీలక పాత్రలో పావని కనిపించింది. పుష్ప 2 క్లైమాక్స్ ని అర్థవంతంగా ముగించేందుకు సుకుమార్ ఎంతో తెలివిగా అజయ్ కుమార్తె పాత్రను ఉపయోగించుకున్నారు. ఆ పాత్రలో అద్భుతంగా నటించింది పావని. ఇన్ని సినిమాలు చేయడమెలా? పల్లెటూరిలో ఇంటి పేరు లేకుండా ఉంలికున్న దానికొడుకు అంటే ఆ బాధ ఎలా ఉంటుందో పల్లెల్లో నివశించే పుష్పరాజ్ లాంటి వ్యక్తులకు తెలుస్తుంది. ఆ బాధను తెరపై పండించడంలో బన్ని వందశాతం మార్కులు కొట్టేసాడు. అలాగే కీలక సమయంలో అజయ్ కుమార్తె పై సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. అకస్మాత్తుగా కొందరు పోకిరి కుర్రాళ్లు పుష్పరాజ్ అన్న కూతురు కావేరి (పావని)ని కిడ్నాప్ చేసాక యాక్షన్ డ్రామా మరో లెవల్ కి చేరుకుంటుంది. చిన్నాన్న పుష్పరాజ్ పాత్రలో ఎమోషనల్ కంటెంట్ ని ఎలివేట్ చేసేందుకు పావని పాత్ర సహకరించింది.



ఇక పావని పదహారణాల పల్లెటూరి తెలుగమ్మాయి ఎలా ఉంటుందో అలాగే తెరపై చీరల్లో మురిపించింది. క్లైమాక్స్ లో పావనిని అడ్డు పెట్టుకుని పుష్పరాజ్ పై ప్రతీకారం తీర్చుకోవాలనుకున్న రౌడీలకు జీవితంలో మర్చిపోలేని విధంగా ఏం జరిగిందన్నది తెరపైనే చూడాలి.




# గోల్డెన్ ఛాన్స్ అందుకున్న శర్వరి



నజీరుద్దీన్ షా, వేదంగ్ రైనా, దిల్జిత్ దోసాంజ్ ప్రధాన పాత్రల్లో ఓ సినిమా తెరకెక్కనున్న విషయం తెలిసిందే. నజీరుద్దీన్ షా, వేదంగ్ రైనా, దిల్జిత్ దోసాంజ్ ప్రధాన పాత్రల్లో ఓ సినిమా తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో మరో మాస్టర్‌పీస్‌ను అందించాలని డైరెక్టర్ ఇంతియాజ్ అలీ ప్లాన్ చేస్తున్నాడు. సినిమాను ఈ వేసవిలో సెట్స్ పైకి తీసుకెళ్లి షూటింగ్ మొదలుపెట్టి నెక్స్ట్ ఇయర్ వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ చేయాలని చూస్తున్నారట ఇదిలా ఉంటే డైరెక్టర్ ఇంతియాజ్ అలీ ఇప్పుడు ఈ సినిమాలో హీరోయిన్ ను ఫిక్స్ చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమాలోని హీరోయిన్ పాత్రకు శర్వరి అయితే సరిగ్గా సెట్ అవుతుందని ఆమెను ఎంపిక చేశారట చిత్ర మేకర్స్. ఇంతియాజ్ రాసుకున్న పాత్రకు శర్వరి అయితేనే సరిగ్గా సరిపోతుందని అందరూ భావిస్తున్నారట. శర్వరి గురించి ఆడియన్స్ కు ప్రత్యేక పరిచయం చేయనక్కర్లేదు. శర్వరి గత కొన్నేళ్లుగా బాలీవుడ్ లో పలు సినిమాల్లో నటించింది. ఆమె నటించిన సినిమాల్లో వేదా, బంటీ ఔర్ బబ్లీ2 మరియు ముంజ్యా సినిమాలు బాగా గుర్తింపు తెచ్చుకున్నాయి. శర్వరి నటించిన అన్ని సినిమాల్లో ముంజ్యా సినిమా మాత్రమే బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ ను వసూలు చేయడంతో పాటూ విమర్శకుల ప్రశంసలను కూడా అందుకుంది. అయినప్పటికీ శర్వరి నుంచి ఇప్పటివరకు అద్భుతమైన నటన ఇప్పటివరకు ఏ సినిమాలోనూ చూడలేదు. అయితే ఇంతియాజ్ అలీ ఎప్పుడూ తన సినిమాల్లో హీరోయిన్ పాత్రలపైనే ఎక్కువ దృష్టి పెడతాడు. ఆయన గత సినిమాలు తమాషా, హైవే, జబ్ వి మెట్, లవ్ ఆజ్ కల్ లో హీరోయిన్ పాత్ర బాగా హైలైట్ అయిన విషయం తెలిసిందే. అలాంటి డైరెక్టర్ తో కలిసి పని చేయాల్సి రావడం నిజంగా శర్వరికి చాలా మంచి అవకాశం.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com